## వీరేశలింగం హిందూ స్మశాన వాటిక శవదహనానికి దారేది ?



**విస్సన్నపేట,నవంబర్ 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వీరేశలింగం హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు గత టిడిపి ప్రభుత్వంలో ఏడు లక్షల 50 వేల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని నాటి ప్రభుత్వ హయాంలో ఎన్నికల కోడ్ తో పూర్తి నిధులు విడుదల కాలేదని వెంటనే విడుదల చేయాలని కోరుతూ సూర్యుడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్ సర్వేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి హరికృష్ణ కుమార్ కు వినతిపత్రం అందించారు. గ్రామపంచాయతీ పుట్టి సుమారు 100 సంవత్సరాలు కావస్తున్న గ్రామంలో వీరేశలింగం హిందూ స్మశాన వాటికకు మౌలిక వసతులు కర్మల భవనం హస్తికల బాక్సుల గది, మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని దానికి నిధులు అందించాల్సిందిగా కోరడం జరిగిందని చెప్పారు. గతంలో ఉన్న నరేగా వర్క్ ఐడి తిరిగి ఓపెన్ చేసి సజావుగా పని సాగేందుకు సహకరించాలని ఆయన కోరినట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా గతంలో పనులు ప్రారంభించారని ఆనాడు మర్రిపోయిన వెంకటేశ్వరరావు కొంగల శ్రీనివాసరావు పలగాని మాధవరావు గంజనబోయిన రమేష్ తదితర బీసీ సోదరులు పనులు ప్రారంభించి 50 శాతం వరకు చేయటం జరిగిందని నాలుగు లక్షల 50 వేల రూపాయల ఖర్చు పెడితే 1,30,000 వరకే విడుదలయ్యాయని మిగిలిన సొమ్ము కూడా విడుదల చేయాలని స్మశాన వాటిక అభివృద్ధికి ప్రభుత్వ సహకరించాలని శవ దహనానికి వర్షం పడితే ఇబ్బందిగా ఉన్నది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు జరిగేందుకు సహకరించవలసిందిగా ఆయన వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని చెప్పారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**తిరువూరు,నవంబర్ 28 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం స్వామి దాసు మాట్లాడుతూ సుమారు 150 సంవత్సరాల క్రితం జ్యోతిరావు పూలే సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపటానికి సత్యశోధక్ అనే ఒక సంస్థను స్థాపించి కుల వివక్షత అంటరానితనం లింగ వివక్షత సతీసహగమనం వ్యతిరేకించారు స్త్రీలకు చదువుకునే హక్కు ఉండాలని పోరాటం ఆయన శిష్యులు కూడా దేశంలోని హక్కుల కోసం పోరాటం కొనసాగించారు విద్య ద్వారానే ఈ సమాజం మారుతుందని ఆయన పగడా విశ్వాసం ఈ దేశంలో ఇంకా కొనసాగుతోంది ఈ కూటమి ప్రభుత్వం ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ పైన చదువుకున్నఐఏఎస్ పైన ఇంకా కుల వివక్షత చూపిస్తుంటే అఖిల భారత ఐఏఎస్ ఐపిఎస్ సంఘాలు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుంది మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా మేము కట్టుబడి ఉన్నామని స్వామి దాస్ వెల్లడించారు

## జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కాకతీయ సీబీఎస్ఈ విద్యార్థులు



**నందిగామ,నవంబర్ 28 (వార్తాప్రభ) :** నవంబరు 29 వ నుండి డిసెంబర్ 5 వ తేదీ వరకు న్యూఢిల్లీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరగనున్న జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కాకతీయ సీబీఎస్ఈ విద్యార్థులు పాల్గొననున్నారని కాకతీయ పూల విద్యాసంస్థల నిర్వహకులు శుక్రవారం తెలిపారు. ఈ స్విమ్మింగ్ పోటీల కు అండర్ 17 విభాగం నుండి ఎస్. కీర్తన్ , బ్యాక్ స్ట్రోక్ 50 & 100 మీటర్స్ మరియు అండర్ 14 విభాగం నుండి వై. లిఖిత్, ఫ్రీ స్టైల్ 100 మీటర్స్ నందు వీరు అండర్ 17 & 14 విభాగాలలో రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచి న్యూఢిల్లీలో జరిగే జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కాకతీయ CBSE విద్యార్థులు ఎంపికవటం జరిగిందని వారు తెలిపారు. ఈ జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మరియు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కాకతీయ విద్యా సంస్థలు చైర్మన్ కాపా రవీంద్రనాథ్, చైర్మన్ కాపా భారతి, డైరెక్టర్స్ కాపా కార్తికేయ, కాపా సుష్మ, ప్రిన్సిపాల్ సత్యమూర్తి, మేనేజర్ కోటేశ్వరరావు, స్విమ్మింగ్ కోచ్ ఆకుల గోపీచంద్, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుల బృందం ఈ సందర్భంగా విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కు సర్వం సిద్ధం



**విస్సన్నపేట,నవంబర్ 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తెలియజేశారు.

## వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలి :డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**కాకినాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) :** వృద్ధాశ్రమాలు లేని సమాజం ఉండాలన్నదే తన ఆశయమని దీని ద్వారా కుటుంబ వ్యవస్థ పదిలంగా ఉండే అవకాశం ఉంటుందని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధికారిక పర్యటనలో భాగంగా శుక్రవారం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పర్మినెంట్ ప్రాజెక్టులను క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో ఆయా ప్రాజెక్టుల చైర్మన్లు రోటరీ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తికి చూపించి వాటి సేవా కార్యక్రమాలను వివరించారు. తొలుత అచ్చంపేట గ్రామంలో నిర్వహిస్తున్న రక్షత మంచినీటి ప్రాజెక్టును చైర్మన్ చెలికాని సూర్యారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కి స్వాగతం పలికి గత దశాబ్ద కాలంగా రక్షత మంచినీటి సరఫరా విషయంలో అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. చెలికాని సూర్యారావు మాట్లాడుతూ ఆనాడు ఈ ప్రాంతంలో తొలిసారిగా రక్షత నీటి ప్రాజెక్టును ప్రారంభించిన ఘనత రోటరీ గోల్డెన్ జూబ్లీకే దక్కుతుందని దీని ద్వారా అదే తక్కువ ధరకే రక్షిత మంచినీటిని ప్రజలకు సరఫరా చేస్తూ ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యతమిస్తున్నామని గుర్తు చేశారు .ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా ఈ ప్రాజెక్టును విజయవంతంగా గ్రామ ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నామని సూర్యారావు వివరించారు .అనంతరం రోటరీ వృద్ధాశ్రమాన్ని సందర్శించినప్పుడు కమిటీ చైర్మన్ డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమ కమిటీ సభ్యులతో పాటు నివాసముంటున్న మహిళలందరూ రోటరీ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తికి అపూర్వ ఆప్యాయత స్వాగతాన్ని పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్ వి ఎస్ రావు చేతుల మీదుగా కమిటీ చైర్మన్ డాక్టర్ సతీష్ కోశాధికారి భూపేంద్ర లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీ వృద్ధాశ్రమ వ్యవస్థాపకురాలు క్లబ్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి 80 సంవత్సరాల విజయ యాత్ర అనే అపూర్వ గ్రంథాన్ని డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు ఉద్దేశించి డా కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులతో కలిసి జీవనం సాగించడమే హైందవ ధర్మానికి ప్రతి కని నేడు కొన్ని కారణాల దృష్ట్యా వృద్ధాశ్రమాలలో వారి పేరెంట్స్ ఉంచుతున్నారని చెప్పారు. నేటి తరానికి వృద్ధుల యొక్క విలువ, వారి జ్ఞానం, వారి అనుభవం తెలుసుకోవడానికి వీలు లేకుండా పోతుందని కళ్యాణ్ చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు. రోటరీ వృద్ధాశ్రమంలో నివాసముంటున్న మహిళలందరూ గృహ వాతావరణం లాగా మరియు అన్ని సౌకర్యాలు కల్పించడమే కాక వైద్య సేవలను కూడా సకాలంలో అందిస్తూ తమ ఇంటి వ్యక్తులుగా చూసుకుంటున్నారని ఎంతో ఆనందంగా చెప్పడం రోటరీ సభ్యులలో ఉన్న అంకిత భావాన్ని వ్యక్తమవుతుందని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, కార్యదర్శి సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ చక్రవర్తి, అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, పి డి జి డాక్టర్ ఎస్ వి ఎస్ రావు ,ప్రెసిడెంట్ ఎలెక్ట్ తాళ్లూరి శ్రీనివాసరాజు, డాక్టర్ నయన శ్రీరామ్ రావుల, నల్లమిల్లి మాచారెడ్డి ,చిరంజీవి రెడ్డి, టేకుమూడి సూర్యనారాయణ, మాజేటి పవన్, లంక సాయిబాబు, డాక్టర్ మొండి రవికుమార్, నరహరిశెట్టి రవి కృష్ణ ,సత్తి వెంకటరెడ్డి, చందు ,బల్ల సత్యపాల్, డాక్టర్ పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే కి ఘనమైన నివాళులు అర్పించిన టి.డి. పి.నేత చల్లా రాజగోపాల్



**పొద్దుటూరు, నవంబర్ 28 (వార్తాప్రభ) :** బడుగు బలహీన, అనగారినవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే తాడిత పీడిత వర్గాల విద్యా అభ్యసించుటకు ఎంతో కృషిచేసిన మహాధార్మనీయుడు, ఈ అణగారిన వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్య ఒకటే దీనికి పరిష్కారం అని ఆలోచించినా గొప్ప దార్శనికుడు ఈయన స్వతహాగా ఉపాధ్యాయుడు, అందువలన విద్య యొక్క గొప్పతనం తెలిసినందువలన తన భార్య అయిన సావిత్రి భాయి పూలే కి, తనే విద్యను నేర్పించి ఆమె ద్వారా మహిళలను విద్యావంతులు చేసిన గొప్ప అభ్యుధయవాది అటువంటి జ్యోతిరావు బాబా పూలే )ల వర్ధంతి సందర్భంగా ఈరోజు మనము ఆయనకు నివాళులు లు అర్పిచడం బీసీ వర్గాల కర్తవ్యం, ఆ విధంగా భావించి. తాను నాతో పాటుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అడిషనల్ కార్యదర్శి వజ్జల వెంకట కృష్ణయ్య యాదవ్ , జిల్లా కార్యదర్శి మాదాసు మురళి , సగర సంగం జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం ఈడేం లక్ష్మీనారాయణ, చెన్నమరాజు పల్లె వెంకటేష్,శ్రీకృష్ణ ఆలయం కమిటీ మెంబర్ చల్లా రవిశంకర్ యాదవ్, సంగటి రవీంద్ర యాదవ్ ,డ్రైవరు భాష,ఏశునాథరెడ్డి,సునీల్,డి.బాబు గారితో కలిసి బీసీ నాయకులం అందరూ కలిసి నివాళులు అర్పించినారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళి

● నివాళులర్పించిన జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు,నవంబర్ 28 (వార్తాప్రభ) :** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ) బాలికలు )నందు మహాత్మ జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రిబాయి పటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బండి శ్యాంసుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థినిలకు సమాజంలో గౌరవం కలగాలంటే మీకంటూ ఒక ప్రత్యేకత ఉండాలని, దానికి ఒకే మార్గం చదువు మాత్రమేనని అన్నారు. అప్పట్లో మహిళలకు చదువు అవసరం లేదని అనాగరికత ఉన్న సమయంలో తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించి సంస్కరణలు చేపట్టిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కాబట్టి మీరందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో గౌరవం కలగాలని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ ప్రిన్సిపాల్ అంజనమ్మ ఉపాధ్యాయునిలు మరియు విద్యార్థునిలు పాల్గొన్నారు.

## జిల్లాలో అత్యధిక ఉపాధ్యాయ సభ్యత్వం నమోదు చేసిన మండలంగా గిద్దలూరు



**గిద్దలూరు,నవంబర్ 28 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లాలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టీ.ఎఫ్) ఆధ్వర్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ సంవత్సరం జూలై మాసంలో ప్రారంభించారు. గిద్దలూరు మండల అధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో గిద్దలూరు మండల పరిధిలో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత, ఎయిడెడ్ మరియు ట్రైబల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను 380 మందిని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులుగా చేర్పించి జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు చేసిన మండలంగా గిద్దలూరు మండల శాఖ రికార్డు సాధించింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పిచ్చయ్య మాట్లాడుతూ ఈ రికార్డు సాధించడానికి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి మార్గదర్శకత్వం లోపాటు సీనియర్ సంఘ నాయకులు మరియు మండల శాఖ బాధ్యుల సహకారంతో అందరం సమిష్టిగా కృషి చేశామన్నారు. సభ్యులుగా చేరిన ఉపాధ్యాయులకు వృత్తిపరమైన విషయాలల్లో సహకారాన్ని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేస్తుందన్నారు. సభ్యులకు వృత్తిపరమైన సమాచారాన్ని, ఆన్లైన్ పనులను యూ.టి.ఎఫ్ కార్యాలయంలో చేస్తున్నామన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో సహకరించిన సభ్యులకు, సీనియర్ నాయకులకు మండల శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రమణారెడ్డి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, ఉపాధ్యక్షులు ఖాదర్, ట్రెజరర్ సుబ్బరాయుడు, సంఘ నాయకులు మహానంది రెడ్డి, రంగారెడ్డి, రామచంద్ర రెడ్డి, ఆవులరాజు, బాల వెంకటేశ్వర్లు, సభ్యులు హాకీం, మస్తాన్, ప్రతాప్ రెడ్డి సలాం షేర్ ఖాన్, రంగనాయకులు,జీవన్, ఆరీఫ్ తదితరులు పాల్గొని మండల శాఖ ను అభినందించారు.

## అణగారిన వర్గాల కోసం పాటు పడిన జ్యోతీరావ్ పూలే...



**గుడ్లవల్లేరు,నవంబర్ 28 (వార్తాప్రభ) :** అణగారిన వర్గాల కోసం జ్యోతిరావ్ పూలే పాటుపడ్డారని గుడ్లవల్లేరు శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల అధినేత శింగంశెట్టి ఆదినారాయణ(చిన మాస్టారు) కొనియాడారు. పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాఠశాలలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకోసం పూలే ఎంతో కషి చేశారని చినమాస్టారు అన్నారు. బాలికలకు పాఠశాలలో ప్రవేశం కోసం ఆయన పాటుపడ్డారని గుర్తు చేశారు. ఆయన స్వర్గస్థులై 135సంవత్సరాలు అయిన నేటికీ భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో నేటి యువత ముందుకు నడవడమే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అని సూచించారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో భాగం కావడమే వారికి నిజమైన నివాళి : నగర మేయర్ డాక్టర్ శిరీష యాదవ్



**తిరుపతి,నవంబర్ 28 (వార్తాప్రభ) :** భారత దేశ తొలి సంఘసంస్కర్త, మహాత్మా జ్యోతిరావ్ పూలే గారి ఆశయాల సాధనలో భాగం కావడమే వారికి నిజమైన నివాళి అని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష యాదవ్ అన్నారు. 135 వ వర్ధంతి సందర్భంగా తిరుపతి బాలాజీ కాలనీ శుక్రవారం జ్యోతిరావు పూలే వారి విగ్రహానికి మేయర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరాల క్రితం మహారాష్ట్రలో జన్మించిన పూలే గారు తొలి భారత దేశ సంఘసంస్కర్త. ఆధిపత్య వర్గాల పెత్తనం ఉన్న మహారాష్ట్రలో పూలే ఆనాడే సామాజిక న్యాయం కోసం పోరాటం చేయడం పెద్ద సాహసం. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించినది పూలే దంపతులు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా పూలే అని చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సి. సంఘర్షణ సమితి సభ్యులు లక్ష్మయ్య యాదవ్,సాకం ప్రభాకర్, అశోక్ యాదవ్, అక్కిపల్లి లక్ష్మయ్య, వాసు యాదవ్, రామచంద్ర యాదవ్, కేబుల్ రమణ,బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**నందిగామ,నవంబర్ 28 (వార్తాప్రభ) :** శుక్రవారం స్థానిక నందిగామ డివిఆర్ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో నూతనంగా చేపడుతున్న వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలు మరియు సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వంద పడకల ఆసుపత్రి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ఆసుపత్రిని అభివృద్ధి చేయడం ద్వారా నందిగామ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పనులలో ఎలాంటి నిర్లక్ష్యం తలెత్తకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**నందిగామ,నవంబర్ 28 (వార్తాప్రభ) :** శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్తగా, అభ్యుదయ వాదిగా ఎన్నో సేవలు చేసారని అన్నారు. ఆయన అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన తోపాటు మహిళా ఉద్ధరణ కు కృషి చేశారని పేర్కొన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు ప్రప్రథమంగా కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇన్చార్జి ఎంపీపీగా రెడ్డి వెంకట శ్రీనివాసరావు ఆదేశాలు జారీ



**విస్సన్నపేట,నవంబర్ 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ ఇన్చార్జి అధ్యక్షునిగా రెడ్డి వెంకట శ్రీనివాసరావును నియమిస్తూ జిల్లా అధికారుల నుండి ఆదేశాల మెయిల్ వచ్చినట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. ఇదే కార్యక్రమం నకు విచ్చేసిన తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పట్టు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. రెడ్డి వెంకట శ్రీనివాసరావు నియామకాల ఆదేశాలు జారీ అయిన క్షణాలలో ఎంపీడీవో చిన్న రాట్నాలు ప్రకటించడం సమావేశంలో సముచిత గౌరవం కల్పించడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు ఇతర ఇతర శాఖల అధికారులు అభినందనలు తెలియజేశారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మరో రెండు నెలలు పాటు పొడిగింపు

**అమరావతి, నవంబర్ 28 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01. 2025 నుండి జనవరి 31, 2026 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నవంబర్, 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01. 2025 నుండి జనవరి 31, 2026 వంకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు తెలియజేశారు.

## నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేత దశరథ జనార్ధన్



**కంచికచర్ల,నవంబర్ 28 (వార్తాప్రభ) :** కంచకచర్ల ఓ సి క్లబ్ లో గురువారం రాత్రి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య కుమారుని వివాహ వేడుకలో పాల్గొని రాజకీయ కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ మరియు జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ నూతన వధూవరులకు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ వివాహ బంధం ప్రేమ, ఆనందం, ఐశ్వర్యం నిండిన దీర్ఘాయుష్మత్ అని పేర్కొంటూ.. దాంపత్య జీవితాన్ని ప్రారంభిస్తున్న నూతన వధూవరులకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్న అన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహపడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 28, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి శివాలయం గుడి వద్ద ఆగం పాండు, షాపూర్ నగర్, సంజయ్ గాంధీ నగర్ లో కూన సంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కు శ్రీ అయ్యప్ప స్వాములు భగవద్గీత పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నేమూరి రాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్ , చెన్నారెడ్డి , షాకీర్ తో పాటు అయ్యప్ప స్వాములు , భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవితాలలో వెలుగు నింపుతా

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,నవంబర్ 28 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గం చెరువులో మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వం తరపున 100 శాతం సబ్సిడీ పై ఉచితంగా పంపిణీ చేసిన 1,50,000 ఒక లక్ష యాభై వేల చేప పిల్లలను టీ.ఎస్.ఎఫ్.సి.ఓ.ఎఫ్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ ఖదీర్,డిప్యూటీ డైరెక్టర్ పూర్ణిమ,శేరిలింగంపల్లి డీసీ ప్రశాంతి తో కలిసి చెరువులోకి వదిలిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లా ప్రభుత్వం తరపున ఉచితంగా 100 శాతం సబ్సిడీ పై పంపిణీ చేసిన చేప పిల్లలను దుర్గం చెరువు లో విడుదల చేయడం జరిగినది అని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు ఒక వరమని, అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సంపద పెరగడానికి ఎంతగానో కృషి చేస్తున్నారని,మత్స్యకారులకు రాయితీపై వాహనాలు,వలలు, తెప్పలు,ఇతర సామాగ్రిని సబ్సిడీ పై అందజేస్తున్నారని అని.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 64 చెరువులను సుందరికరణ చేయడం జరుగుతుంది అని,దశల వారగా అన్ని చెరువులలో చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుంది అని,మత్స్యకారులలో జీవితాలలో వెలుగులు నింపుతామని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,రాయదుర్గం ఫిషర్ మెన్ కో అపరేటివ్ ప్రెసిడెంట్ సురేందర్ కుమార్,మరియు సభ్యులు శ్రీశైలం,నరేందర్,అశోక్,సురేష్ , వీర స్వామి,విరస్వామి,భిక్షపతి, ఉదయ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## కవర్ సాంగ్ పోస్టర్ రిలీజ్

*"దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు*





**దంతాలపల్లి నవంబర్ 28 (వార్తా ప్రభ)** దంతాలపల్లి మండలం లోని దాట్ల గ్రామానికి చెందిన అనపర్తి వీరన్న కుమారుడు అనపర్తి శ్రీ విరాట్ తో షార్ట్ ఫిలిం డైరెక్టర్ రంజిత్ బొప్పని బాల్టి మూవీ లో నుండి జాలాకారి అనే సాంగ్, కవర్ సాంగ్ గా తీయడం జరిగింది .ఈ సాంగ్ పోస్టర్ను దంతాలపల్లి స్థానిక ఎస్సై పిల్లల రాజు చే ప్రారంభించడం జరిగింది. ఈ సాంగ్ షూటింగ్ దాట్ల, దంతాలపల్లి, తొర్రూరు, గ్రామాలలో తెరకెక్కించడం జరిగింది. ఈ వీడియో సాంగ్ నాచరల్ స్టార్స్ 143 అనే యూట్యూబ్ ఛానల్ లో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు యూట్యూబ్ లో అప్లోడ్ చెయ్యడం జరుగుతుంది.కావున అందరూ ఈ యొక్క ఛానల్ ను సబ్స్క్రైబ్ చేసుకోగలరని మా ఛానల్ ని సపోర్ట్ చేయగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము..ఈ సాంగ్ తీయడానికి సహకరించిన సెయింట్ మేరీ స్కూల్ యాజమాన్యానికి,ఫ్లవర్ షాప్స్ యజమానులకు, మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ సాంగ్ లో నటించిన నటీనటులు హీరోగా అనపర్తి శ్రీ విరాట్ హిమజ హీరోయిన్ గా,అనపర్తి శ్రీహర్ష హీరో ఫ్రెండ్ గా, లుదియా హీరోయిన్ ఫ్రెండ్ గా, హీరోయిన్ ఫాదర్ గా అనపర్తి వీరన్న,మిగతా పిల్లలు ఫ్రెండ్స్ గా నటించడం జరిగింది. ఈ పోస్టర్ రిలీజ్ లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రామారావు,కానిస్టేబుల్ ఆకుల గణేష్, కానిస్టేబుల్ లోకేష్,మహిళా కానిస్టేబుల్స్ జ్యోతి,స్వాతి, పూజిత, తదితర సిబ్బంది,డ్రైవర్ సందీప్, మీడియా మిత్రులు ఆంధ్రప్రభ రిపోర్టర్ పంతం విజయందర్, మెగా9 టీవీ రిపోర్టర్ శ్రీనివాస చారి,శ్యామ్,తదితరులు పాల్గొన్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# ప్రజాసేవ లయన్స్ క్లబ్ లక్ష్యం!!

- వైద్యం అందక ఏ ఒక్కరూ బాధపడవద్దు ● లయన్స్ క్లబ్ సమాజ సేవకు ప్రతిరూపం
- గోదావరిఖని లయన్స్ క్లబ్ అధ్యక్షులు అనుగం కృష్ణమూర్తి






**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజాసేవ లయన్స్ క్లబ్ లక్ష్యం అని గోదావరిఖని లయన్స్ క్లబ్ అధ్యక్షులు అనుగం కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవన్లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రముఖ రేకుర్తి కంటి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ సుమారు 70 మందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని బస్సులో పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ....... వైద్యం అందక ఏ ఒక్కరూ బాధపడవద్దు అనేది క్లబ్ యొక్క ప్రధాన ధ్యేయమని తెలిపారు. లయన్స్ క్లబ్ సమాజ సేవకు ప్రతిరూపంగా నిలుస్తుండడం హర్షించదగిన విషయమని అన్నారు. ఈ వైద్య శిబిరంలో క్లబ్ సభ్యులు ఆవునూరి శంకర్, వెంకటేశ్వర్లు, రాజేందర్, నార్ల ప్రసాద్, మామిడిపల్లి శ్రీధర్, కోదాటి ప్రవీణ్, సతీష్, గోపాలరావు, రవీందర్, సుధాకర్, వీరేశం, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమూలమైన మార్పులు!!

- బడుగు బలహీన వర్గాల ప్రజల ఆత్మస్థైర్యం పూలే ● కుల వ్యవస్థ వ్యతిరేకి, మహిళా విద్యా వ్యవస్థ కృషీవలుడు ● కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్

**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**విద్యతోనే సమూలమైన మార్పులు అని నమ్మి బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పూలే వర్ధంతి సందర్భంగా గోదావరిఖని మార్కండేయ కాలనీ టీ జంక్షన్ వద్ద గల పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు గట్ల రమేష్ మాట్లాడుతూ...... అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారికి సాధికారత కల్పించడంలో ఎంతో కృషి చేసిన సామాజిక సంఘ సంస్కర్త విద్యావేత్త పూలే అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడి తన జీవితాన్ని అంకితం చేశాడని ఈ సందర్భంగా అన్నారు. కుల వ్యవస్థ వ్యతిరేకి, మహిళా విద్యా వ్యవస్థ కృషీవలుడు అని ప్రశంసించారు. పూలే వర్ధంతి



వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి వారం లో ఒకరోజు "పరిసరాల పరిశుభ్రత దినం" పాటించాలి.

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సూచన**



**శేరిలింగంపల్లి,నవంబర్ 28 (వార్తాప్రభ):**పరిశుభ్రమైన వాతావరణంతో మాత్రమే ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ అన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాధులను అధిగమించేందుకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది,స్థానిక నేతలు,కార్యకర్తలు తో కలిసి కేశవ నగర్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కేశవ నగర్ స్మశాన వాటికలో డంప్ చేసిన చెత్తను తొలగించడం,రోడ్డుకు ఆనుకుని ఉన్న మట్టి కుప్పలను జేసీబీలతో లెవలింగ్ చేయించడం,చెత్తాచెదారాన్ని శానిటేషన్ వర్కర్లతో శుభ్రం చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. స్థానికులు అభ్యర్థించిన కొన్ని చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు కార్పొరేటర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా అపరిశుభ్రమైన వాతావరణం వల్లే జరుగుతుంది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.మన ఇళ్లు,మన వీధులు శుభ్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ముందుకు సాగుతుంది అని సూచించారు.రోడ్లు,నాలాలు,చెత్త నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేలా శానిటేషన్ విభాగం క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.అదే విధంగా,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని,చెత్తను వర్గీకరించి ఇవ్వాలని,ఇండ్ల ముందు వీధుల్లో చెత్త పారబోసే అలవాట్లను పూర్తిగా మానుకోవాలని కార్పొరేటర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి వారంలో ఒకరోజు 'పరిసరాల శుభ్రత దినం'గా పాటించాలని కూడా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ నాయకులు తిరుపతి, ఈశ్వర్,నగేష్,హనుమంతు రాజు,శ్రీను,యాదయ్య,గోవింద్, వెంకటేష్,శ్యామ్,లక్ష్మణ్, నరసింహ,బాబు, కుమార్,విజయ్,యాదయ్య, దేవరాజ్,కరుణాకర్, గణేష్, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది మల్లేష్,కేశవ నగర్ వాసులు, సీనియర్ నాయకులు,స్థానిక నేతలు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

**దళిత రత్న గుండాల నరసయ్య**

**తొర్రూర్ లో ఘనంగా పూలే 135 వ వర్ధంతి వేడుకలు**



**తొర్రూరు నవంబర్ 2(వార్తా ప్రభ )** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న పూలే విగ్రహానికి విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత రత్న గుండాల నరసయ్య మాట్లాడుతూ మొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మా పూలే అని ఆయన ఆశయాలను నేటి తరం యువత కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మొదటి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు.సమకాలిన కుల లింగ వివక్షలకు వ్యతిరేకంగా చేసిన పోరాటం భారత సామాజిక చరిత్రలో ఒక అధ్యాయంగా నిలిచింది 1827 మహారాష్ట్రలోని గోవిందరావు చిన్నబ్బాయి దంపతులకు జన్మించిన పూలే విద్యార్థి దశ నుండే చురుకుగా ఉండేవాడు అన్నారు. తన బ్రాహ్మణ మిత్రుని ఆహ్వానం మేరకు పెళ్లి ఊరేగింపులో పాల్గొనగా అతనిని పక్కకు నెట్టివేసి కులం పేరుతో అవమానిస్తారు జరిగిన అవమానాన్ని తట్టుకోలేక ఈ వ్యవస్థను మార్చాలని మూఢవిశ్వాసాలను సాంఘిక దురాచారాలను కట్టుబాట్లను పారదొరాలని బ్రాహ్మణ వ్యవస్థపై పోరాటం కొనసాగించిన సామాజిక విప్లవకారుడు పూలే అన్నారు. దినంతటికీ చదువు శూద్రులకు లేకపోవడమేనని గ్రహించి అందరికీ చదువు నేర్పించాలని ఒక సంకల్పంతో మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేశారు తన భార్య అయిన సావిత్రికి చదువు చెప్పి మొదటి మహిళా టీచర్ గా మహిళా పాఠశాలను ఏర్పాటు చేశారని తెలిపారు.సతీసహగమనం సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు స్త్రీల విద్య కోసం కృషి చేశాడు సత్యశోధక్ అనే పత్రికను స్థాపించి దాని ద్వారా సమాజంలో జరిగే అన్యాయాలపై గళం విప్పి వెనుకబడిన అణగారిన వర్గాలకు చేయూతనందించాడు దేవాలయాల స్థానంలో బడులను నిర్మించాలని తద్వారా అందరికీ విద్య అందుతుందని తద్వారా సమాజం మార్పు చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సమావేశ నిర్వహణ అధ్యక్షులు జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత రాయిశెట్టి ఉపేందర్ మాదిగ మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి రాయిశెట్టి వెంకన్న మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య న్యూ డెమోక్రసీ మాస్ లైన్ కార్యదర్శి కొత్తపల్లి రవి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మేకల కుమార్ డాక్టర్ రామ నర్సయ్య పూర్ణచందర్ బీసీ జేఏసీ నాయకులు దొనుక ఐలయ్య అల్లా బాబు కుమారస్వామి సుధాకర్ మంగళపల్లి ఆశయ పెండెం రమేష్ జాటోత్ సురేష్ దళిత ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నల్ల చెరువుకి వడ్డేపల్లి నర్సింగరావు పేరు పెట్టాలి...

**కూకట్ పల్లి నవంబర్ 28(వార్తప్రభ):**కూకట్ పల్లిలో హైడ్రా అభివృద్ధి చేసిన నల్ల చెరువు కు దివంగత నేత, ఉమ్మడి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వడ్డేపల్లి నర్సింగ్ రావు పేరు పెట్టాలని కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు స్థానికుల ద్వారా సంతకాల సేకరణ చేసి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కు వినతి పత్రం ద్వారా శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎం ఎల్ ఏ అభ్యర్థి సంజీవ రావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, లక్ష్మీ నారాయణ,దేశాల్ మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## "దీక్షా దివాస్" కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...



**కుత్బుల్లాపూర్, నవంబర్ 29, (వార్తాప్రభ) :** దీక్షా దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్ష కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా సభా వేదికతో పాటు స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భోజన ఏర్పాట్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర సాధనకై తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాల సాక్షిగా స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా బిఆర్ఎస్ అధినేత, కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి మరీ పోరాడారని తెలంగాణ ప్రాంత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. వారి పోరాట పటిమను నేటి యువతరానికి తెలియజేసేలా ఈ దీక్ష దివాస్ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రతీ ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి: ఘన నివాళులు అర్పించిన ఎన్.ఎం.సి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**నిజాంపేట్, నవంబర్ 28, (వార్తాప్రభ) :** భారతదేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేషంగా కృషి చేసి, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ (ఎన్ఎంసి) పరిధిలోని బాచుపల్లి సాయి నగర్ లో మహాత్మా ఫూలే విగ్రహానికి నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్.ఎం.సి. బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు సాంబశివరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ, మహాత్మా ఫూలే ఆశయాలను, ఆయన చూపిన బాటను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, అప్పుడే ఆయనకు సరైన నివాళులు అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలగం చంద్రయ్య,రామ్ నరసయ్య, ఆంజనేయులు,కురుమూర్తి, నర్సింగ్, నాయకురాలు భారతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సి.ఎం. సహాయనిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ ఇంచార్జ్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 28, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. ఆయన స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి (ఎంఆర్ఎఫ్) ని మంజూరు చేయించి శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్లంపేట్ వాసులు కృష్ణ చారి రూ. 60000/-,129 డివిజన్ షాపూర్ నగర్ వాసులు హన్మంత్ రావు 52,500/-, డి. పోచంపల్లి వాసులు అబ్దుల్ ఖాదర్ రూ 31500/-, నిజాంపేట్ వాసులు పి,కీర్తి 20000/-, 132 డివిజన్ జీడిమెట్ల వాసులు సి ఎచ్ సంతోష్ కుమార్ 26000/-, ప్రగతినగర్ వాసులు సీత రత్నం 60000/- లేకు సీఎంఆర్ఎఫ్-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోలా సంజీవ్ రెడ్డి, పండరి రావు, గణేష్, బల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జిల్లాల పునర్విభజనపై ఏపీ ప్రజల రియాక్షన్ ఎలా ఉంది?

కొత్త జిల్లాల్ని ఏర్పాటు చేస్తూ గతంలో జగన్ ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజన ప్రక్రియ సరిగా సాగలేదన్న విమర్శల గురించి తెలిసిందే. తాము అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ చిక్కుముడుల్ని విప్పదీసి.. ఒక క్రమపద్ధతిలోకి తీసుకొచ్చేందుకు వీలుగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తాజాగా మూడు కొత్త జిల్లాల్ని.. ఐదు కొత్త రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయనున్నట్లుగా ప్రకటించటం తెలిసిందే. మరి..దీనిపై ఏపీ ప్రజల స్పందన ఏంటి? వారెలా రియాక్టు అవుతున్నారు? లాంటి అంశాల్ని పరిశీలిస్తే.. తాజా నిర్ణయంపై మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు అంశంపై కొన్నిచోట్ల హర్షం వ్యక్తమవుతుంటే.. మరికొన్నిచోట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మార్చిన వాటిపైనే కాదు.. మార్చని వాటిపైనా కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు మదనపల్లె జిల్లాలో పుంగనూరు నియోజకవర్గంలోని పుంగనూరు.. చౌడేపల్లె.. సదుం.. సోమల మండలాల్ని కలపటంపై ఆ ప్రాంత ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారు. రొంపిచెర్ల.. పులిచెర్ల మండలాల్ని చిత్తూరు జిల్లాల్లో కంటిన్యూ చేస్తున్న అంశాన్ని పులిచెర్ల మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తుంటే.. రొంపిచెర్ల వాసులు మాత్రం తమకు పక్కనే ఉన్న పీలేరు రెవెన్యూ కేంద్రంలో కాకుండా చిత్తూరులో ఉంచటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ప్రస్తుతం చిత్తూరు జిల్లాల్లో ఉన్న నగరి.. నింద్ర.. విజయపురం మండలాల్ని తిరుపతి జిల్లాల్లో కలిపేస్తామని సీఎం చంద్రబాబు.. మంత్రి లోకేశ్ లు హామీ ఇచ్చారు. తిరుపతిలో కలపాలని క్యాబినెట్ సబ్ కమిటీ కూడా సిఫార్సు చేసింది కానీ అమలు కాకపోవటంపై మూడు మండలాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొత్త జిల్లాలు మార్పులు చేర్పులపై మొత్తంగా మిశ్రమ స్పందన లభిస్తోంది. ప్రకాశంతో పాటు మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయటంపై ఓకే అని చెబుతుంటే.. కనిగిరి డివిజనన్ లో కలపటంపై మాత్రం గిద్దలూరు నియోజకవర్గంలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మదనపల్లె జిల్లాపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతూ.. అందరూ హ్యాపీ అన్నట్లుగా రియాక్షన్ వస్తోంది. నెల్లూరుకు దూరంగా గూడూరు.. వెంకటగిరి ఉన్నట్లుగా చెబుతున్నారు. మడకశిర డివిజన్ పై సానుకూలత వ్యక్తమవుతుంటే.. సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల్ని అన్నమయ్య జిల్లాలో చేర్చటంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గన్నవరం.. పెనమలూరు నియోజకవర్గాల్నిఎన్టీఆర్ జిల్లాలో కలపాలన్న మాట వినిపిస్తోంది. గూడురు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు.. లోకేశ్ హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ అమలుకాకపోవటాన్ని ప్రశ్నిస్తున్నారు. తొలి నుంచి నియోజకవర్గం నెల్లూరు జిల్లాలో కొనసాగిన నేపథ్యంలో విద్య.. వైద్యం.. వ్యాపార సంబందాలు ఎక్కువ. దీంతో ప్రత్యేక అనుబంధం ఉంది. అదే సమయంలో లాజిస్టిక్స్ పరంగా చూసినా.. గూడూరు నుంచి నెల్లూరు 36కిలోమీటర్లు అయితే.. తిరుపతి 110 కి.మీ. ఇలా ఏ యాంగిల్ లో చూసినా తిరుపతి జిల్లాలోకొనసాగటం అసౌకర్యంగా ఉందన్న మాట వినిపిస్తోంది. నెల్లూరు పరిధిలోని కలువాయి.. సైదాపురం.. రాపూరు మండలాల్ని తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో చేరుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని మూడు మండలాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కలువాయి నుంచి నెల్లూరుకు 70కి.మీ అయితే గూడురు 80కి.మీ. జిల్లా కేంద్రమైన తిరుపతి ఏకంగా 160కి.మీ. దూరంలో ఉంది. రావూరు నుంచి నెల్లూరుకు 60కి.మీ. అయితే తిరుపతికి 90కి.మీ. ఇక.. సైదాపురం విషయానికి వస్తే నెల్లూరుకు 50కి.మీ. దూరంలో ఉంటే అదే తిరుపతి అయితే ఏకంగా 130కి.మీ. ఉంది. దీంతో ఈ మూడు మండలాల్ని నెల్లూరులోనే కంటిన్యూ చేయాలని కోరుతున్నారు. క్రిష్ణా జిల్లా పరిధిలోని గన్నవరం.. పెనమలూరు నియోజకవర్గాల్ని ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయకపోవటంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పెనమలూరు పరిధిలోని పెనమలూరు, కంకిపాడు మండలాలలోని గ్రామాలు గ్రేటర్ విజయవాడ విలీన ప్రతిపాదిత జాబితాలో ఉన్నాయి. గ్రేటర్‌లో విలీనం కావని తెలిసినా.. ఎన్టీఆర్ జిల్లాలో కలవకపోయినా.. ఈ ప్రాంతాల అభివృద్ధిపై ప్రభావం చూపించే అవకాశాలు ఉన్నాయి. అదే సమయంలో కడప జిల్లావాసులకు ఒంటిమిట్టతో విడదీయరాని బంధం ఉంది. ఇప్పుడు ఒంటిమిట్టను అన్నమయ్య జిల్లాలో చేర్చడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఒంటిమిట్ట మండల కేంద్రం నుంచి కడపకు 25 కి.మీ. ఉంది. అన్నమయ్య జిల్లాకు మార్చడంతో రాయచోటికి పోవాలంటే 90 కి.మీ ప్రయాణించాలి. రెండు బస్సులు మారాలి. సిద్దవటం, ఒంటిమిట్టలను కడప జిల్లాలోనే కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. మరి.. ఈ మార్పులు చేర్పులపై కూటమి సర్కారు ఏ రీతిలో రియాక్టు అవుతుందో చూడాలి.

## చిన్నారి మెరుగైన వైద్యం కోసం రూ 3 లక్షల 27 వేల ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) ఎల్ ఓసీ ను 38 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సురభి బాలు, 38 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు తమ్మిన లీలా కరుణాకర్, టీడీపీ నాయకుడు మైలవరపు దుర్గారావు,బీజేపీ నేతలు గన్నవరపు శ్రీనివాస్,పోతిన బేసు కంతేశ్వరుడు,పచ్చిపులుసు శివప్రసాద్, కూటమి నేతలతో కలిసి భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. 38 వ డివిజన్, కుమ్మరి పాలెం సెంటర్ కు చెందిన కే చరణేశ్వర్ ( 12) ప్యాంక్రియటైటిస్ తో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు..తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కొరకు దరఖాస్తు చేశారు మంజూరైన రూ 3 లక్షల 27 వేల ఎల్ ఓ సీ పత్రాన్ని బాధిత చిన్నారి తల్లి కవిత కు అందజేశారు .త్వరితగతిన స్పందించి ఎల్ ఓసీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుడు చరణేశ్వర్ తల్లి కవిత కృతజ్ఞతలు తెలిపారు కూటమి నేతలు గూడెల శ్రీనివాస్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు హైమావతి పాల్గొన్నారు.

# భక్తులకు సౌకర్యంగా వుండేందుకు వెయింటింగ్ హాల్స్ నిర్మిస్తాము -ఎంపీ కేశినేని శివనాథ్

● కనకదుర్గమ్మ ఆలయంలో ఎంపీ కేశినేని శివనాథ్ క్షేత్ర స్థాయి పరిశీలన ● రాబోయే పుష్కరాల నిర్వహణ, ఆలయ అభివృద్ధి పై సమీక్షా సమావేశం ● ఆలయ ఈవో, ఆలయ చైర్మన్, ఇంజనీరింగ్ అధికారులతో పలు అంశాలపై చర్చ



**విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని భక్తులు, యాత్రికులు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం జరిగేలా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యం కోసం వెయిటింగ్ హాల్స్ నిర్మించేందుకు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం ఆలయ ఈవో శీనా నాయక్, ఆలయ చైర్మన్ బొర్రా రాధకృష్ణ (గాంధీ) , పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. అలాగే రాబోయే పుష్కరాల నిర్వహణ, ఆలయ అభివృద్ధి పై జరిగిన సమీక్షా సమావేశంలో డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు నిర్వహించన్ను భవానీ దీక్షల విరమణ ఏర్పాట్ల గురించి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయం ప్రదేశంలో వెయిటింగ్ హాల్స్ , పార్కింగ్ ప్రదేశాలు ఎక్కడ నిర్మిస్తే బాగుంటుందనే అంశంపై అధికారులతో ఆలయ ప్రాంగణం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దసరా శరన్నరాత్రుల సమయంలో భక్తులు ప్రతి రోజు లక్షన్నర మందికి పైగా వచ్చారని, ప్రత్యేక పర్వదినాల్లో రెండు లక్షల మందికి పైగా భక్తులు వచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారని తెలిపారు. పుష్కరాల సమయంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వారికి సుదుపాయాలు కల్పించేందుకు వెయింటింగ్ హాల్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ వెయిటింగ్ హాల్స్ అందుబాటులోకి వస్తే వృద్ధులకు,మహిళలకు ఎంతో సౌకర్యంగా వుంటుందన్నారు. ఇందుకు కోసం ఇప్పటి కే పలు దఫాలు దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి పుష్కరాల నిర్వహణ, ఆలయ అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించామని, ఆ వివరాలు, ప్రణాళికలు సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. భక్తుల కోసం ఆలయంలో అన్ని సౌకర్యాలు కల్పించి ఆలయ అభివృద్ధికి మంత్రి ఆనం, ఎమ్మెల్యే సుజనాలతో కలిసి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ , తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, పి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్, ఆలయ అధికారులు, ఆలయ బోర్డు సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

### స్టేట్ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్ బేగ్ , మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్



**విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతదేశానికి స్వాతంత్ర్యం రాకమునుపే దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించి సామాజిక చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నించిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని స్టేట్ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్ బేగ్ , మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ అన్నారు..జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్టేట్ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్ బేగ్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య, మహిళా సాధికారత, అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు సాంఘిక సృహతో జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రి బాయి పూలే తో కలిసి తాడిత పీడిత వర్గాలకు విద్యను అందించారని తెలిపారు..మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ఎందరో మహానీయులు జ్యోతిరావు పూలే చూపిన బాటలో నడిచారని, అనేక విద్యాలయాలను ఏర్పాటు చేసి సమాజాన్ని చైతన్య పరిచారన్నారు..ఆయన ఇచ్చిన స్ఫూర్తి, ఆశయాలతో నేటి యువత ముందుకు నడవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, టీడీపీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు,ఎన్డీఏ కూటమి నేతలు బెన్నాబత్తుల సోమేశ్వరరావు, షేక్ జానీ, షేక్ బాబు, జీ మురళి కృష్ణ, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

# దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే





**విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే ఫ్రైడే నిర్వాహణ తో ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం వీఎంసీ కాలనీ ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే, డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటి లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయోలజీస్ట్ కామేశ్వరరావు, శానిటరీ సూపర్వైజర్స్ బాలాజీ శ్రీనివాస మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

# ప్రత్యక్ష ప్రయోగాలతో మెరుగైన విద్య

● జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు ● హ్యాండ్స్ ఆన్ సైన్స్ ప్రోగ్రాం ప్రారంభం
● పదో తరగతి విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రయోగాల బోధన






**విజయవాడ పశ్చిమ, నవంబరు 28: (వార్తా ప్రభ ప్రతినిధి)**సామాన్యశాస్త్ర పాఠ్యపుస్తకాల్లో ఉండే ప్రయోగాలను చదివి అర్థం చేసుకోవడం కన్నా, వాటిని ప్రయోగశాలల్లో ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా సందేహాలు తొలగి, ఆ అంశాలపై పూర్తి పరిజ్ఞానం, సాధికారత ఏర్పడతాయని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కెబిఎన్ కళాశాల ప్రారంభించిన 'హ్యాండ్స్ ఆన్ సైన్స్' కార్యక్రమాన్ని శుక్రవారం సుబ్బారావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ హ్యాండ్స్ ఆన్ సైన్స్ ప్రోగ్రాంలో పదో తరగతి విద్యార్థులకు వారి పాఠ్యపుస్తకాల్లోని సైన్స్ ప్రయోగాలను ప్రత్యక్షంగా చేసి, వివరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి ప్రయోగశాలలు లేకపోవటం వల్ల పిపిపి పద్ధతిలో కెబిఎన్ కళాశాలతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయలాజీ, జువాలజీ, కంప్యూటర్స్ అంశాలను ఈ ప్రోగ్రాంలో వివరించడం జరుగుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ప్రయోగాలను ప్రత్యక్ష పరిశీలన ద్వారా నేర్చుకోవటం వల్ల విద్యార్థులకు ఎక్కువకాలం ఆ అంశాలు గుర్తుంటాయని, పరీక్షల్లో కూడా మంచి మార్కులు సాధించడం సాధ్యమవుతుందన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ త్వరలో గణిత ప్రయోగశాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయ్ బాబు పాల్గొన్నారు.

## 30న ఎస్ .హెచ్.ఓ.లో" మెదడు, నరముల వ్యాధుల"ఉచిత వైద్య శిబిరం

**గుంటూరు టౌన్ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మధుమేహం నిరోధక మాసం సందర్భంగా ప్రతి ఆదివారం "స్పెషలిస్టుల ఉచితవైద్య శిబిరాల "లో భాగంగా 30వ తేదీ ఆదివారం "మెదడు నరమల వ్యాధుల ఉచిత వైద్య శిబిరం, శాస్త్రీయ అవగాహన సభ "నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి .సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ .హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో మెదడు నరముల వైద్య నిపుణులు డాక్టర్ నటరాజ .పి పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు మధుమేహ బాధితులలో పక్షవాతం, డయాబెటిక్ న్యూరోపతి , చికిత్స విధానాలు,జీవన సరళలో మార్పులు, తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

## ఈ ఓపెన్ డ్రైన్స్ ఏ చిన్నారుల ఉసురు తీయనున్నాయో

### వి ఎమ్ సి అధికారులతో మొత్తుకున్నా లెక్కచేయని వైనం
### భయాందోళనలో చిన్నారుల తలిదండ్రులు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల ఓపెన్ డ్రైన్స్ మృత్యు గుహాల్లా భయపెడుతున్నా సంభదిత శాఖ అధికారులకు మనస్సు కరగడం లేదని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. మొత్తుకోగా మొత్తుకోగా...సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పక్కన ఉత్తర వైపు కబేలా వైపున్న ఓపెన్ డ్రైన్స్ పై ఐరన్ మెస్ వేశారు. అలాగే చిట్టినగర్ సమీపంలో బంగారయ్య కొట్టు సందులో రెండు వైపులా మృత్యు కుహాల్లాగా తెరుచుకుని వున్న ఓపెన్ డ్రైన్స్ పై కూడా ఐరన్ మెస్సులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సందులో నిత్యం వేలాదిమంది కొండప్రాంత వాసులు రాకపోకలు సాగిస్తోంటారు. ఇదే సందుకి దక్షిణ దిక్కుగా ఓ ప్రైవేటు స్కూల్ ఉంది. పైగా చిట్టినగర్ జంక్షన్ లో ట్రాఫిక్ జామ్ ఐనప్పుడల్లా ద్విచక్ర వాహనాలు చోదకులకు, పాదచారులు ఇదే మార్గం గుండా గమ్యం చేరుకోవడం జరిగుతుంది. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఈ సందులో రెండు వైపులా రెండడుగులు వెడల్పు ఓపెన్ డ్రైన్స్ ఉన్నాయి. పిల్లలు సరదాగా ఒకరినొకరు తోచుకొన్నా గానీ..... ద్విచక్ర వాహనాల ఒకదానికొకటి ఢీ కొన్నా ఈ ఓపెన్ డ్రైన్స్ లో గాయాలు కావడమో....లేదా మృత్యువాత పడ్డమో జరుగుతుందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఏదైనా జరిగాక అయ్యే...పాపం అనడంకంటే...ముందుగానే అప్రమత్తంగా ఉండాలని స్థానికులు వేడుకొంటున్నారు.పశ్చిమ ఎమ్మెల్యే సుజనా టీమ్ ఈ ఓపెన్ డ్రైన్స్ పై దృష్టి సారించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు

## పోరంకి వేద పాఠశాల ఆవరణలో నూతన గోశాల నిర్మాణానికి భూమి పూజ







**విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో, పోరంకిలోని దేవస్థానం వేద పాఠశాల ఆవరణ లో సుమారు 40 నుంచి 50 గోవులకు ఆశ్రయం కల్పించేందుకు ఉద్దేశించిన నూతన గోశాల నిర్మాణానికి శుక్రవారం ఆలయ వైదిక కమీటి మరియు స్థానా చార్యులు వి.శివ ప్రసాద్ శర్మ హాజరై ఘనం గాభూమిపూజని ర్వహించారు. ఈ కార్యక్ర మ ంలో దేవస్థానం చైర్మన్ బోర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు కార్యనిర్వహణాధికారి (ఈ.ఓ) శ్రీ శీనానాయక్ , (స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్) ముఖ్య అతిథులుగా పాల్గొని శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు.అనంతరం చైర్మన్ మరియు ఈ.ఓ సంయుక్తంగా మాట్లాడుతూ, "దేవస్థానం ఆధ్వర్యంలో గోవుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ నూతన గోశాల నిర్మాణం ద్వారా మరిన్ని గోవులకు మెరుగైన వసతి కల్పించడం . భవిష్యత్తు ప్రణాళికలను వివరిస్తూ, "ప్రస్తుతం ఉన్న పోరంకి వేద పాఠశాల ఆవరణాన్ని భవానీ దీక్షల అనంతరం, 'గ్రీన్ బెల్ట్ బ్యూటీ ప్రాజెక్ట్' గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, తద్వారా ఈ ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో పాటు పచ్చదనంతో కళకళలాడుతుందని" వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 నుండి ఇగ్నో పరీక్షలు ప్రారంభం

**విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) నిర్వహించే డిసెంబర్ 2025 టర్మ్ ఎండ్ పరీక్షలు డిసెంబర్ 1, 2025 నుండి జనవరి 14, 2026 వరకు జరుగుతాయని ఇగ్నో ప్రాంతీయకేంద్రం రీజనల్ డైరెక్టర్ డా. కె. సుమలత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ ప్రాంతీయకేంద్రం పరిధిలో 6 పరీక్షా కేంద్రాలను విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూల్, మరియు అనంతపురం లలో ఏర్పాటు చేశామన్నారు. అర్హులైన అభ్యర్థులందరికీ హాల్ టికెట్స్ ఇగ్నో వెబ్ సైట్ నందు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్స్ ని ఇగ్నో విశ్వవిద్యాలయపు వెబ్ సైట్ (%ఞఞ.అస్త్రఅశీబ.ఖఎ.అఅ%) నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చున్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబందించి అభ్యర్థులు తమతమ అధ్యయన కేంద్రాలను థియరీ పరీక్షల అనంతరం సంప్రదించాలని డాక్టర్ కె. సుమలత పేర్కొన్నారు. ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా / ఈ మెయిల్ ద్వారా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రతించవచ్చని తెలియజేశారు.

## రైతు సోదరులకు విజ్ఞప్తి



**పెనుగంచిప్రోలు, నవంబర్ 28( వార్త ప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా రైతులు పండించిన దాన్యము నాణ్యతా ప్రమాణంలో లోబడి రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుచున్నారనీ, రైతులెవరు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనీ పెనుగంచిపోలు సొసైటీ చైర్మన్ కర్ల వెంకట నారాయణ పేర్కొన్నారు.70 కేజీల ధాన్యము రు 1792 సన్నాలు, లావులు 1777 రూపాయలకు కొనుగోలు కేంద్రాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కొనుగోలు చేయుచున్నదనీ,కావున రైతు సోదరులందరూ దళారులకు అ మ్ముకోకుండా రైతు సేవా కేంద్రం ద్వారా మరియు సొసైటీ ద్వారా అమ్ముకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.మీరు అమ్ముకున్న ధాన్యానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 24 గంటల్లో మీ అకౌంట్లో నగదు జమ చేయుచున్నారనీ, కావున రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు పెనుగంచిప్రోలు సోసైటీ చైర్ పర్సన్ కర్ల వెంకటనారాయణ శనివారం ఒక ప్రకటన లో రైతు లకు తెలిపారు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

**నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో హాజరు కావాల్సిందే**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి శుక్రవారం నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-3 కార్యాలయం పటమట నందు సర్కిల్-3 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 24 కేసులపై విచారణ జరిపి వారికి %=o%.7,200/- రూపాయలు జరిమానా విధించారు.మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం మాట్లాడుతూ, రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ 3 డాక్టర్ గోపాల్ నాయక్, శానిటరీ సూపర్వైజర్స్ రమేష్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్యకు ఆద్యుడు పూలే

**- కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ**



**మచిలీపట్నం నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అఖండ భారతదేశంలో స్త్రీ విద్యకు ఆద్యుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భముగా శుక్రవారం విశ్వవిద్యాలయం లో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఉపకులపతి రాంజీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి వంద సంవత్సరాల ముందే మహిళలకు విద్య అవశ్యకతను గుర్తించి వారి కోసం పాఠశాలలు, వసతి గృహాలు కట్టించిన నిజమైన సామాజిక ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. అందుకే డా. బిఆర్ అంబేద్కర్ తన గురువు పూలే అని ప్రకటించుకున్నారన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ బిల్లు తీసుకురావడానికి స్ఫూర్తి పూలే, అంబేద్కర్ లని ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష తదితరులు ప్రసంగించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, సహాయ ఆచార్యులు దుర్గా ప్రసాద్, శాంతి కృపా, కవిత, రామాంజనేయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రం లో జిల్లా ప్రథమ స్థానం ఎస్.ఈ. సత్యానందం సహకారం తోనే - జిల్లా కలెక్టరు.

**ఎస్.ఈ. కు చీఫ్ ఇంజనీరుగా పదోన్నతి.**



**మచిలీపట్నం నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో విద్యుత్ శాఖ ఎస్ ఈ సత్యానందం విశిష్ట సేవలు అందించారని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అభినందించారు. సి పి డి సి ఎల్ ఎస్ ఇ సత్యానందం చీఫ్ ఇంజనీరుగా పదోన్నతి లభించిన నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో వారికి అభినందన కార్యక్రమం జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ శాఖ చాలా ముఖ్యమైన శాఖ అని పేర్కొంటూ ఆ శాఖ సరిగా పనిచేయకపోతే చాలా సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకాన్ని విజయవంతంగా అమలు చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు సి పి డి సి ఎల్ ఎస్ ఈ సత్యానందం ఎంతగానో కృషి చేశారన్నారు. అలాగే ఇటీవల సంభవించిన మోంత తుఫానులో కూడా దెబ్బతిన్న, పడిపోయిన విద్యుత్ స్తంభాలను ఎప్పటికప్పుడు పునరుద్ధరించి విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారని ప్రశంసించారు. తదుపరి విద్యుత్ శాఖ ఎస్.ఈ. సత్యానందం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సహకారంతో తాను సజావుగా విధులు నిర్వహించగలిగానన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ ఎస్.ఈ. సత్యానందంను శాలువలు, జ్ఞాపికలు తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, హౌసింగ్ జిల్లా అధికారి పోతురాజు, పంచాయతీరాజ్ ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు రమణ రావు, సోమశేఖర్, డిఎస్ఓ మోహన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ యుగంధర్, జిల్లా విద్యాధికారి పివిజె రామారావు, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు .

## పేకేటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి నవంబర్ 28 వార్తా ప్రభ ప్రతినిధి**పేకేటి తాతారావు శ్రీమతి పార్వతి దంపతుల మనవరాలు, పేకేటి దుర్గా ప్రసాద్ శ్రీమతి నాగమణి దంపతుల కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి శ్రావణి, కృష్ణాజిల్లా కంకిపాడు వాస్తవ్యులు పులివర్తి వెంకట భాస్కరరావు శ్రీమతి వాణి దంపతుల కుమారుడు రవి చందు ల వివాహ వేడుకలు విజయవాడలోని గోకరాజు గంగరాజు కళ్యాణమండపం నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధువు శ్రావణిని అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వధువు శ్రావణి మేనమామ శ్రీనివాసరావు దంపతులు, శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకటనారాయణ, నరసింహారావు అండ్ బ్రదర్స్, పేకేటి వారి బంధుమిత్రులు, పులివర్తి వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

## తారకరామ ఎత్తిపోతల పథకాన్ని ఐడిసి కి అప్పగించాలి

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు విజ్ఞప్తి చేసిన కవులూరు రైతులు**



**జి.కొండూరు: నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మెట్ట ప్రాంతానికి సాగునీటిని అందించే తారకరామా ఎత్తిపోతల పథకం నిర్వహణ భాధ్యతను ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఐడిసి)కి అప్పగించాలని కవులూరు,పినపాక గ్రామాలకు చెందిన రైతులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ను కలిసి విజ్ఞప్తి చేశారు. జి.కొండూరులో శుక్రవారం ప్రజాదర్బార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ను కలసిన కవులూరు, పినపాక గ్రామాల పరిధిలోని తారకరామ లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు గ్రామాల రైతులు అర్జీ పెట్టుకున్నారు.రైతుల ప్రయోజనాల నిమిత్తం ఈ పథకాన్ని ఐడిసి లో విలీనం చేసి తమ గ్రామాలకు సాగునీటి ఎద్దడి లేకుండా చేయాలని కోరారు.రైతుల అభ్యర్థన మేరకు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ రైతులకు హామీ ఇచ్చారు.

## జీతం కోసం పారిశుధ్య కార్మికురాలి మౌన దీక్ష

**రెండు రోజుల్లో పరిష్కరిస్తామని సీఎం హెచ్ఓ హామీ**




**విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత ఎనిమిది నెలలుగా జీతం రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పారిశుధ్య కార్మికురాలు అన్నవరపు వీరమ్మ శుక్రవారం ఉదయం విజయవాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట మౌన దీక్ష చేపట్టింది. ఈ దీక్షకు ఏఐటియుసి నాయకులు, విజయవాడ మున్సిపల్ వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా వీరమ్మ దీక్షకు మద్దతు తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా 40 వ డివిజన్ లో పనిచేస్తున్న సరే చిన్నచిన్న కారణాలు చెప్పి జీతం చెల్లించకపోవడం దారుణమని అన్నారు. కమిషనర్ పదేపదే చెప్పినప్పటికీ క్రింది స్థాయి అధికారులు అలసత్వం వహించటం మహిళా కార్మికురాలు పట్ల అమానుషంగా ప్రవర్తించటమేనని అన్నారు. గత ఎనిమిది నెలలుగా జీతం రాక అప్పులు చేసి చేసిన అప్పులు తీర్చలేక, ఆర్థిక ఇబ్బందులు పడి జీవనం సాగించటం కష్టంగా ఉందని అధికారులు తన పట్ల చిన్న చూపు చూడటం ఏమిటని ప్రశ్నించారు. కమిషనర్ గత రెండు నెలలుగా చెబుతున్నప్పటికీ పట్టించుకోకపోకుండా కమిషనర్ వద్దకు సదరు కార్మికురాలు వెళ్లి తన ఇబ్బందులు తెలుపుకుంటే చేస్తున్న పని కూడా ప్రస్తుతం రావక్కర్లేదని పక్కన పెట్టడం దుర్మార్గపు చర్య అని అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏఐటియుసి నాయకులు అండతో మౌన దీక్ష చేపట్టిన వీరమ్మ ను నగరపాలక సంస్థ సీఎం హెచ్ ఓ వచ్చి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తానని అందరి సమక్షంలో వాగ్దానం చేయడంతో వీరమ్మ తాత్కాలికంగా దీక్షను విరమించుకున్నది. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, మినిస్టీరియల్ అండ్ అల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ధారా రాంబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కీ జేమ్స్, ఉపాధ్యక్షులు తుపాకుల ప్రతాప్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలి బోయిన వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి నవంబర్ 28 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లె గ్రామ వాస్తవ్యులు చెనికల వెంకటేశ్వరరావు శ్రీమతి లక్ష్మీ దంపతుల కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి శ్రావణి, ఎన్టీఆర్ జిల్లా సీతారాంపురం గ్రామ వాస్తవ్యులు బాలి బోయిన మాలకొండ రాయుడు శ్రీమతి తిరుపతమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ ల వివాహ వేడుకలు విజయవాడలోని ఆలపాటి రామారావు, అనుమోలు లక్ష్మారావు ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు పెద్ద దానమయ్య, చిన్నదానమయ్య, మానం రంజిత్, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, చెనికల మాలకొండయ్య అండ్ బ్రదర్స్, నూతంగి నరసింహారావు, బొడ్డు సుధాకర్ అండ్ బ్రదర్స్, నాగం నాగేశ్వరరావు, చెనికల మాల కొండయ్య (కరణం) మానం వెంగయ్య, బ్రదర్స్ గద్దగూటి వేమయ్య అండ్ బ్రదర్స్ , చెనికల నాగేశ్వరరావు అండ్ బ్రదర్స్, డబ్బు కొట్టు కృష్ణ అండ్ బ్రదర్స్, మక్కా నాగరాజు,గుమ్మల్ల బ్రదర్స్ బాలి బోయిన వారి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ మాలిని

**సోషల్ మీడియాలో వచ్చిన కథనాలు అసత్యమని తేల్చిన ఎంఈఓ**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక ఆక్స్ఫర్డ్ స్కూల్లోమాలాధారణ లో ఉన్న నెపంతో విద్యార్థినిని కొట్టారంటూ వార్తా పత్రికలలో కథనాలు వచ్చిన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం గుంటూరు ఆక్స్ఫర్డ్ పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం ఎంఈవో 2 పీ వీ మాలిని శుక్రవారం సందర్శించారు. విచారణ అనంతరం వార్తాపత్రిక లలో వచ్చిన విధంగా మాలధారణ తో ఉండటం వల్లనే కొట్టారన్న విషయం వాస్తవం కాదని, తరచూ పాఠశాలకు రాకుండా ఉండుట, పాఠ్యాంశాలను పుస్తకంలో ఎందుకు రాయడం లేదని కొట్టిన విషయం వాస్తవం అని తమ దృష్టి కి వచ్చిందన్నారు. కొట్టడం తప్పే కాబట్టి విద్యార్థిని పై చేయి చేసుకున్న ఉపాధ్యాయిని పై ఇప్పటికే పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకునట్లు తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులను పిలిపించి వారి ముందే పాఠశాల యాజమాన్యం తో మాట్లాడి సమస్య ను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ కార్యాలయ ఉద్యోగులు డి నాగేశ్వరరావు,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మహత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులర్పించిన టిడిపి నాయకులు.

***సామాజిక సంస్కరణల శిల్పి మహత్మ పూలే టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు.***



**కైకలూరు నవంబర్ 28 (వార్తా ప్రభ)** కైకలూరు మండలం కేంద్రంగా మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కోఆర్డినేషన్ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, కో-కన్వీనర్ బొమ్మనబోయిన విజయలక్ష్మీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టూరిజం శాఖ డైరెక్టర్ కొడాలి వినోద్, ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్ పైడిమర్రి మాల్యాద్రి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి తదితరులు పాల్గొన్నారు.అలాగే టిడిపి నాయకులు వీరాబత్తిన సుధ, చిగురుకోట పిఎసిఎస్ అధ్యక్షులు చలసాని జగన్మోహనరావు, మైనారిటీ నాయకులు ఎండి జానీ, పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు, ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్, మాజీ ఎంపీటీసీ పైడిమర్రి రాధాకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు గంగుల ఏసురాజు, మహిళా నాయకులు గంగుల శ్రీదేవి, ముంగర సీత, ఎండి ఉస్మాన్, రాష్ట్ర టిడిపి యాదవ సాధికారిక కార్యదర్శి తలారి రాజేష్, జిల్లా రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చక్కా పూర్ణ, అలాగే వేములపల్లి కారుణ్య, బంకపల్లి భాస్కరరావు, భూపతి రవీంద్ర, సయ్యద్ భాషిద్, లక్కింశెట్టి మోహన్, నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు అబ్దుల్ బాబా, గ్రామ టిడిపి అధ్యక్షులు రావినూతల సునీల్, ఏగిరెడ్డి సురేష్, అద్దేపల్లి బ్రహ్మాజీ, సయ్యద్ బషీర్, హబీబ్, జహీర్ పాల్గొన్నారు.మహత్మ పూలే సేవలు, సామాజిక సంస్కరణలు, సమానత్వం కోసం చేసిన పోరాటం గురించి నేతలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

## నీతి వాక్కులు




కష్టపడే దాంట్లో
ఉంటుంది గౌరవము
ప్రేమ ఉన్న ఇంట్లో
అనురాగం అమితము
మోసగించు దాంట్లో
ఉంటుంది నాశనము
అజ్ఞానపు చీకట్లో
అభివృద్ధే శూన్యము
వ్యసనాల లోయల్లో
దుర్భరం జీవితము
గర్వాంధకారంలో
బంధాలే దూరము
తృప్తి ఉన్న దాంట్లో
సర్దుకుంటే మాత్రము
త్రుంచాలి మొదట్లో
పూర్తిగా శత్రుత్వము

**-గద్వాల సోమన్న,**

గణితోపాధ్యాయుడుసెల్:99664 14580



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా అద్భుత విజయాన్ని చేజిక్కించుకున్న ఆత్మీయ యువ నేత వి నవీన్ యాదవ్ మరియు "యాదవ పెద్దలు" శ్రీ చిన్న శ్రీశైలం యాదవ్ లకు శుభాకాంక్షలు తెలుపుతున్నపటాపంజుల



ఆశోక్ కుమార్"రోహిత్ నిర్మాణ్" అధినేత పటా పంజాల అశోక్ కుమార్ యాదవ్, తదితర నాయకులు **వార్తా ప్రభ, హైదరాబాద్**

## బి ఎస్ ఆర్ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ జయ మంగళ.



**మండవల్లి, నవంబర్ 28 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గంలోని మండవల్లి మండలం చావలిపాడు గ్రామంలో బూరుబోయిన శ్రీనివాసరావు (బీఎస్ఆర్) నూతన గృహప్రవేశ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్, శాసన మండలి సభ్యుడు జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సన్నిహితులు కూడా వేడుకకు హాజరై కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.క్రొత్త ఇంటిలో కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని అతిథులు ఆకాంక్షించారు.

# చేజర్లలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

**ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చదువు ప్రాముఖ్యత హెల్ప్ లైన్ నెంబర్ ల అవగాహన**




**చేజర్ల నవంబర్ 28 (వార్తాప్రభ)** స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేజర్ల మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలందరికీ శుక్రవారం సమావేశం నిర్వహించి ప్రీస్కూల్ పిల్లలకు ఆట వస్తువులు ఉన్నటువంటి కిట్లు మరియు చాపలు పంపిణీ చేయడమైనది. అలాగే చేజర్ల హైస్కూల్ నందు కిషోర్ బాలికలకు బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కిషోరీ బాలికలందరికీ చదువు యొక్క ప్రాముఖ్యత మరియు హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు సిడిపిఓ పి.సునీలత సూపర్వైజర్ ఎం.పద్మ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూలే కు జనసేన పార్టీ ఘననివాళి



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28(వార్తా ప్రభ ప్రతినిధి):** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కొండపల్లి జనసేన కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు జనసేన పార్టీ నాయకులు. జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు(గాంధీ) పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు, సమసమాజ స్థాపన కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ జనసేన పార్టీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, సెంట్రల్ ఆంధ్ర ప్రోగ్రాం కమిటీ మెంబెర్ యర్రంశెట్టి నాని, రాగాల నాని,అశోక్ బాబీ, తమ్మిశెట్టి రామాంజనేయులు,రమేష్,దేవల్ల దుర్గ, లక్ష్మణరావు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు నిమ్రా వైస్ చైర్మన్ షాదిల్ రసూల్ ఖాన్ అభినందనలు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ ఎ రవికుమార్ కు ఎం ఎన్ ఆర్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నేషనల్ బెస్ట్ ఫార్మసీ టీచర్ అవార్డును ప్రధానం చేసింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన కాంపిటీషన్ లో అత్యుత్తమ అర్హతలతో ఈ అవార్డును సొంతం చేసుకున్నారు రవికుమార్. ఈ సందర్భంగా నిమ్రా విద్యాసంస్థల వైస్ చైర్మన్ మహమ్మద్ షాదిల్ రసూల్ ఖాన్ రవికుమార్ ను శుక్రవారం అభినందించారు. 5 వేల రూపాయలు నగదు బహుమతి అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యార్థులకు సరేనా మార్గదర్శకత లభిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయుల అనుభవాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైనా నారాయణమూర్తి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్ పాల్గొన్నారు.

# మట్ట కుంటలు ప్రత్యేక గ్రామసభ ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం.

***పాల్గొన్న అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ ఆండ్రాజు శ్రీనివాసరావు.***



**కలిదిండి, నవంబర్ 28 (వార్తా ప్రభ)** గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంట్రాజు శ్రీనివాసరావు సూచించారు. మట్టగుంట గ్రామ సర్పంచ్ అంట్రాజు రత్నమాని అధ్యక్షతన స్వామిత్వ %-% పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివాస గృహాలకు హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న స్వామిత్వ పథకం ఎంతో ముఖ్యమైందని, ప్రతి అర్హుడు తమ ఇళ్ల స్థలాలపై హక్కులు పొందాలని కోరారు. గత నాలుగు నెలలుగా పంచాయితీ అధికారులు ఇంటింటికి తిరిగి చేసిన సర్వేలో ఏవైనా పొరపాట్లు లేదా వివర భేదాలు కనిపిస్తే వెంటనే గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి సరిదిద్దుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కామినేని మారుతి ప్రసాద్, డి.సి. వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, దున్న సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జ్యోతిరావ్ పూలే కు వైకాపా బీసీ నేతల నివాళులు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28(వార్తా ప్రభ ప్రతినిధి)** మహాత్మా జ్యోతిరావ్ పూలేకు వైఎస్సార్సీపీ మైలవరం నియోజకవర్గం బీసీ సెల్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ అధ్యక్షులు కుంచం జయరాజు మాట్లాడుతూ మహిళా విద్యను నేరంగా చూసిన రోజుల్లోనే మహిళలకు విద్యా ద్వారాలు తెరిచిన విప్లవకారుడు జ్యోతిరావుపూలే తన సతీమణి సావిత్రి బాయిని చదివించి ఈ దేశపు మొదటి మహిళా టీచర్గా నిలబెట్టిన దార్శనికుడు ఆయన నేడు మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించిన వైసీపీ శ్రేణులు ఇబ్రహీంపట్నం వైసీపీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడపాటి నాగిరెడ్డి,సీనియర్ నాయకులు మాధవరావు,ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఐటి వింగ్ అధ్యక్షులు పచ్చిగొళ్ళ పండు,మిక్కిలి సరభయ్య,బీసీ బత్తుల రాజేష్,మైలవరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గోగులముడి రాణి,మున్సిపాలిటీ అధ్యక్షులు పోరంకి శ్రీనివాసరాజు, మహిళ అధ్యక్షురాలు ఈశ్వరి,బీసీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి మెట్రోకు రూ.10 కోట్లు మంజూరు.

కిషన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మాధవరం కాంతారావు



**కూకట్ పల్లి నవంబర్ 28(వార్తప్రభ):** హైటెక్ సిటి రైల్వే స్టేషన్ను అత్యాధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారని స్థానిక ప్రముఖ నేత మాధవరం కాంతారావు పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అమృత్ భారత్ పథకం కింద రూ.26 కోట్లతో ఈ స్టేషన్ను ఆధునీకరిస్తున్నామని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారన్నారు. ఇక కూకట్ పల్లి ప్రజలకు సురక్షితమైన, సులభతరమైన ప్రయాణ సౌకర్యాలు అందించేందుకు కూకట్ పల్లి మెట్రో రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు అభ్యర్థన మేరకు రూ.10 కోట్లను కేటాయించినందుకు కిషన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, రూరల్ జిల్లా బాల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా వైసిపి సంతకాల ఉద్యమం.



**కైకలూరు, నవంబర్ 28 (వార్తా ప్రభ)** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయటానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమంను ఏలూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్ఆర్) సూచనల మేరకు, కైకలూరు మండల పార్టీ అధ్యక్షుడు సింగంశెట్టి రాంబాబు (రాము) ఆధ్వర్యంలో కైకలూరు గ్రామం దానగుడం వైయస్సార్ కాలనీ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షుడు సమయం ఆంజనేయులు (అంజి), రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎం.డి. గాలిబ్ బాబు, జిల్లా ఆర్టీ%-%ఐ విభాగ కార్యదర్శి బుర్ల కిరణ్, బిరుదుగడ్డ లాజరు, మడక శీను, కైకలూరు మండల పార్టీ ఖజాంచీ కరేటి రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెంట అనిల్ కుమార్, ఉంద్రమట్ల యేసు కుమార్, కైకలూరు నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు కొత్తపల్లి వెంకట రెడ్డి, మండల యువజన విభాగ అధ్యక్షుడు ఫిర్దోస్ ఖాన్, వై.బి.ఎం. సాంబ, తోట మాధవ, కొణిజేటి రవి, సుంకర శివ, బోను ప్రకాష్, అబ్దుల్ అలీమ్ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సంతకాల సేకరణలో పాల్గొని ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తమ ఆందోళన వ్యక్తం చేశారు.

# అన్ని డ్రైన్లు శుభ్రపరిచి రైతు భారం తగ్గిస్తున్న ఎమ్మెల్యే కామినేని, ఆండ్రాజు శ్రీనివాసరావు



**కైకలూరు, నవంబర్ 28 (వార్తా ప్రభ)** కలిదిండి మండలంలోని మురుగు కాలువల పూడికతీత మరియు మరమ్మతు పనులు కూటమి ప్రభుత్వం కాలంలో కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేగంగా కొనసాగుతున్నాయని మండల పార్టీ అధ్యక్షుడు పోకల జోగిరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంట్రాజు శ్రీనివాసరావు తెలిపారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామ పరిధిలోని ఎడవల్లి డ్రైన్ పూడికతీత మరియు మరమ్మతు పనులను నీటి సంఘాల అధ్యక్షులు, కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎడవల్లి డ్రైన్ పూడికతీత పనుల ద్వారా మట్టగుంట, భాస్కరరావుపేట, సంతోషపురం, కొండంగి గ్రామాల పరిధిలో 4.8 కిలోమీటర్ల పొడవున, వెయ్యి ఎకరాలకు పైగా భూమిలో ఆక్వా సాగు చేస్తున్న సుమారు 500 మంది రైతులకు భారీ ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఎన్నడూ లేనంతగా మండలంలోని అన్ని డ్రైన్లను మరమ్మతు చేసి, ఆక్వా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్పర్సన్ నాగిడి వీరబ్రహ్మం, నీటి సంఘాల అధ్యక్షులు మంతెన సుబ్బరాజు, ఇమ్మానేని చంద్రశేఖర్, పెనుమచ్చ సూర్యనారాయణ, అల్లూరి సతీష్ రాజు, అక్కల వెంకటాచలం, తిరుమాని పాండురంగారావు, పోకల దుర్గాప్రసాద్, దున్న వెంకటేశ్వరరావు, కొకా ఉమామహేశ్వరరావు, తిరుమలశెట్టి ఈశ్వర పరశురాముడు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండూరులో ఘనంగా దుర్గాదేవి వేడుకోత్సవాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి**




**రాయపర్తి నవంబర్ 28 (వార్తా ప్రభ)** స్థానిక మండలంలోని కొండూరు గ్రామంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు నిర్వహించిన దుర్గమ్మ దేవి అమ్మవారి పండుగ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే ని గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం దేవీ ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా హాజరై, గ్రామస్తులతో మాటలాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని సాంప్రదాయ కార్యక్రమాల్లో ప్రజలతో కలిసి పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి భవిష్యత్లో గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.. దుర్గమ్మ పండుగ వేడుకలు ఉత్సాహంగా కొనసాగగా, ప్రజాప్రతినిధులు, మండల పార్టీ శ్రేణులు, గ్రామ మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన పూలే



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):** బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ పి.శివరామాంజనేయులు అన్నారు. ఎన్టీటీపీఎస్ పరిపాలన భవనం సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పూలే చిత్రపటానికి సీఈ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించిన పూలే వారి హక్కుల కోసం పోరాడి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్లు అనురాధ, మల్లికార్జునరావు, ప్రసాద్, వెంకట్రావు, వెల్ఫేర్ ఆఫీసర్ లీల, ఎగ్జిక్యూటివ్ అధికారులు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. **ఎన్టీటీపీఎస్ మెయిన్ గేటు వద్ద..** జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ, నారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బోరు బోయిన శ్రీనివాసరావు నూతన గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని.



**మండవల్లి 28 నవంబర్ 2025 (వార్తా ప్రభ)** ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు డా. కామినేని శ్రీనివాస్ మండవల్లి మండలం చావలిపాడు గ్రామంలో బూరుబోయిన శ్రీనివాస రావు (బీఎస్ఆర్) ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు హాజరై వేడుకను ఘనంగా చేసుకున్నారు. వీరి ప్రత్యక్ష పాల్గొనడం, కొత్త ఇంటి ప్రారంభానికి విశేష ప్రాధాన్యతను సంతరించిందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

# సాఫ్ట్వేర్ మహిళ వద్ద నుండి 8 లక్షలు స్వాహా చేసిన సైబర్ కేటుగాళ్లు.



**మచిలీపట్నం నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా పోలీసులు సైబర్ నేరాల పట్ల ప్రజలను ఎంత అప్రమత్తం చేస్తున్న ఏదో ఒక మూలన సైబర్ క్రైమ్ బారిన పడి నష్టపోతూనే ఉన్నారు. సైబర్ నేరగాళ్ల కు చదువుకున్న వారిని కూడా బురిడీ కొట్టిస్తున్నారు. అత్యాశకు పోయి కష్టపడి సంపాదించిన సొమ్మును సైబర్ నేరగాళ్లకు ధారదత్తం చేస్తున్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడిన మహిళ సాఫ్ట్వేర్ ఉద్యోగి తను కష్టపడి సంపాదించిన డబ్బును పొడ్లగొట్టుకుంది. మచిలీపట్నం లక్ష్మీ టాకీస్ సెంటర్లో నివాసముంటున్న ఆ మహిళ సాఫ్ట్వేర్ ఉద్యోగి సైబర్ మోసగాళ్ల బారినపడి దాదాపు 8 లక్షల 15 వేల రూపాయలు పోగొట్టుకుంది. డబ్బులు పోయాక లబోదిబోమన్న మహిళ మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పిర్యాదు పై కేసు నమోదు చేసిన చిలకలపూడి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ జయమంగళ.



**కైకలూరు, నవంబర్ 28 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండి మండలం పోతుమర్రు గ్రామంలో వేగేసిన వేణు కొత్త ఇంటి గృహప్రవేశ వేడుక శుక్రవారం సాంప్రదాయబద్ధంగా, భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసన మండలిసభ్యులు జయమంగళ వెంకటరమణ పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, విశిష్ట అతిథులు, గ్రామస్థులు ఈ వేడుకకు హాజరై వేణు కుటుంబాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ వేగేసిన వేణు కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన గృహం ఆనందం, ఐశ్వర్యం, సంతోషం నింపాలని కోరుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# కొత్త బస్సులు ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.



**కైకలూరు నవంబర్ 28 (వార్తా ప్రభ)** ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ విజయవాడలోని సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల ప్రయాణ సౌకర్యం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులను ప్రారంభించారు. దాతలు డా. రామారావు సహకారంతో సిద్ధమైన ఈ బస్సులను ప్రారంభించిన సందర్భంగా కళాశాల ప్రాంగణం సందడి నిండింది. విద్యార్థుల రవాణా సమస్యలు తగ్గి, వారి విద్యా ప్రయాణం ఇంకా సులభతరం కానుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివానాద్ (చిన్ని), విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ హాజరయ్యారు. అలాగే పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏపీ ఎన్ జిజిఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**అనుమసముద్రంపేట నవంబర్ 28 (వార్తాప్రభ)** ఏపీ ఎన్ జి జి ఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని ఏఎస్పేట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ప్రభుత్వ ఉద్యోగులను కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఏఎస్ పేట మండల తహసీల్దార్ అనిల్ కుమార్ డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో ప్రసన్న కుమారి ఏవో రేణుక ఇతర సిబ్బందికి ఏ పీ ఎన్ జి జి ఓ ఏపిఎన్ జిజిఓ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్ ప్రెసిడెంట్ బి శైలజ అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్ వి సుబ్బయ్య ట్రెజరర్ సుప్రియ ఫార్మసీ ఆఫీసర్ బి హైమవతి తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.




